మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర సంపుటి : 08 సంచిక : 164 బుధవారం 10 - 12 - 2025 పేజీలు: 8 వెల: 4

## నకిలీ మందులను అరికట్టాలి



3లో..



# రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణల వేగం

- రీసర్వే, 22ఏ జాబితా, గ్రీవెన్సుల పరిష్కారంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- జూన్ నుంచి ఆటోమ్యూటేషన్ ప్రక్రియ వేగవంతం
- 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి
- 5.28 లక్షల గ్రీవెన్సులలో 4.55 లక్షలు పరిష్కారం

మన గళం, అమరావతి : రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీజీఆర్ఎస్ సహా 22ఏ జాబితా, ఫ్రీహోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రీసర్వే, ఆదాయ-కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. పాలనా సంస్కరణల అమలుతో రెవెన్యూ శాఖ పనితీరులో పారదర్శకత, బాధ్యత పెరగడంతో ఆటోమ్యూటేషన్ వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతున్నదని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు అందాయి. పూర్వసైనికులు, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వారి భూములను ప్రభుత్వం 22ఏ నుంచి ఇప్పటికే తేలిగించింది. ఈ నిర్ణయంతో న్యాయమైన హక్కులు కోల్పోకుండా చూడాలన్న ప్రభుత్వ సంకల్పం స్పష్టమవుతుందని అధికారులు చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భారీ రీసర్వే కార్యక్రమంలో 6,693 గ్రామాల్లో సర్వే పూర్తయింది. ఇవన్నీ వెబ్ ల్యాండ్ 2.0లో నమోదు చేయబడగా, రికార్డుల అప్‌గ్రేడేషన్‌లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసు కోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని సమావేశంలో వెల్లడించారు. గత ప్రభుత్వ హయాం లో 5,74,908 ఎకరాల అసైన్డ్ భూములను ఫ్రీహోల్డ్‌గా మార్చిన వివరాలపై పునఃపరిశీలన కొనసా గుతోందని తెలిపారు. గ్రీవెన్సుల

2 లో..

## భవిష్యత్తుకు మైక్రోసాఫ్ట్ భారీ అడుగు

- ప్రధానమంత్రి మోదీతో సత్య నాదెళ్ల భేటీ
- భారత శకం పై విస్తృత చర్చ



మన గళం, న్యూఢిల్లీ : భారతదేశంలో కృత్రిమ మేధస్సు రంగ విస్తరణకు చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. సంస్థ ఛైర్మన్ సత్య నాదెళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయిన అనంతరం, భారత దిశగా 17.5 బిలియన్ డాలర్ల (దాదాపు 1.46 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఆసియా ఖండంలో మైక్రోసాఫ్ట్ చేసిన అతి పెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. సత్య నాదెళ్ల పేర్కొన్నదేమంటే భారతదేశం ఏ ఐ రంగంలో అసాధారణ అవకాశాల దశలోకి ప్రవేశించిందని, దీనిని మరింత వేగవంతం చేయేందుకు మైక్రోసాఫ్ట్ బలమైన భాగస్వామ్యాన్ని అందించేందుకు సిద్ధమైందని. ఏఐ ఆధారిత భవిష్యత్ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, నైపుణ్యాల పెంపు, సార్వభౌమ సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధి కోసం ఈ పెట్టుబడి వినియోగించబడనుందని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి మోదీతో జరిగిన చర్చలో భారతదేశంలో వృద్ధి అందించే

2 లో..

## ఇది న్యాయవ్యవస్థను బెదిరించే ప్రయత్నమే



మన గళం డెస్క్ : న్యాయవ్యవస్థను భయపెట్టేలా, రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తూ సెక్యులరిజం పేరుతో న్యాయమూర్తులపై దాడులు జరుగుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హిందూ విశ్వాసాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన పిటిషన్‌కు ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆయన పేర్కొన్నారు. శబరిమల ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం మార్చినపుడు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెలువడ్డాయని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఆ తీర్పు వల్ల సామాజిక అశాంతి చెలరేగినా.. అప్పట్లో ఏ

2 లో..

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

- భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ



మనగళం, కర్నూలు సిటీ : మహిళలు తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, కృషితోనే సామాజికంగా, ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలని, తద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సూర్య భవన్ దేవాలయం సమీపంలోని శక్తి సదన్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహంలో ఉన్న మహిళలతో మాట్లాడారు. వారి పరిస్థితులను తెలుసుకున్నారు. వసతి గృహం నిర్వహణ విధానం, రోజువారీ రికార్డులు, హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లు తదితరాలను సమీక్షించారు. సదుపాయాల పరిశీలన - మౌలిక వసతులపై సూచనలు చేశారు. వంటగది, పడకగదులు, చేతి అల్లిక యూనిట్లు, కుట్టుమిషన్లు, శిక్షణ విభాగాలను పరిశీలించారు. మహిళా స్వశక్తీకరణలో భాగంగా ప్రభుత్వం జమ చేస్తున్న జన్-ధన్ ఖాతాలో నెలకు రూ. 500 డిపాజిట్లు సరైన విధంగా చేరుతున్నాయో లేదో పరిశీలించారు. ఖాతాల వివరాలు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ అవసరమైన వారికి లీగల్ కౌన్సిలింగ్, సైకలాజికల్ సపోర్ట్ అందించాలని

2 లో..

## మణిపూర్‌లో వీరశహీదులకు అస్సాం రైఫిల్స్ నివాళి



- యోధుల త్యాగం దేశానికి శాశ్వత ప్రేరణ
- మోదీ, తెంగ్నూపాల్‌లో వ్రాత పూలమాల ప్రదర్శనలు

మన గళం, ఇంఫాల్ : స్పియర్ కార్ప్స్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అస్సాం రైఫిల్స్ దళాలు మణిపూర్‌లోని మోదీ, తెంగ్నూపాల్ ప్రాంతాల్లో దేశం కోసం పరమ త్యాగం చేసిన వీర సైనికులను స్మరించాయి. డిసెంబర్ 7 మరియు 8 తేదీల్లో నిర్వహించిన పుష్పాంజలి కార్యక్రమాలలో అధికారులు, సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు. 2001లో వీరమరణం పొందిన రైఫిల్మన్ రాకేష్ సింగ్, 1956లో పరమ త్యాగం చేసిన రైఫిల్మన్ లాప్కా డామ్‌డమ్‌ల సేవలను ఈ సందర్భంగా అధికార ప్రతినిధులు స్మరించారు. దేశం కోసం తమ ప్రాణాలర్పించిన ఈ యోధుల ధైర్యసాహసాలను

2 లో..

## సాధారణ స్థితికి విమాన సేవలు



మన గళం, న్యూఢిల్లీ : సంక్షోభంపై ఇండిగో సంస్థ మంగళవారం కీలక ప్రకటన చేసింది. విమాన సేవలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. విమానాలను సర్దుబాటు చేశామని, వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. విమానాలన్నీ క్రమం తప్పకుండా నడుస్తాయని కంపెనీ తెలిపింది.

2 లో..

## ఆంధ్రప్రదేశ్ క్రియేటివ్ ఎకానమీకి గ్లోబల్ అవకాశాలు

- 'క్రియేటర్ ల్యాండ్' ప్రాజెక్ట్‌కు కాన్వా భాగస్వామ్యాన్ని ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్





మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనలో భాగంగా సాన్‌ఫ్రాన్సిస్కోలో డిజిటల్ డిజైన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థైన కాన్వా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాన్వా చీఫ్ కస్టమర్ సక్సెస్ అధికారి రాబ్ గిగ్లియోతో

2 లో..

## ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంతో చంద్రబాబు ఫస్ట్



మన గళం, అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు పదే పదే వల్లిస్తున్న సంపద సృష్టి అనేది ఓ అభూత కల్పన అని వైసీపీ నాయకుడు , మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంలో ఆయన ముందుంటారని విమర్శించారు. మంగళవారం తాడేపల్లిలోని వైసీపీ

2 లో..

## భవిష్యత్తుకు మైక్రోసాఫ్ట్ భారీ అడుగు

వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ డిజిటల్ రూపాంతర లక్ష్యాలు, సామాన్య ప్రజల కోసం %గూ×% ఆధారిత ప్రజా సేవలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. భారత్‌ను ఏ ఐ ఫస్ట్ దేశంగా" తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ దృక్కోణానికి మైక్రోసాఫ్ట్ మద్దతు ప్రకటించింది. ఈ పెట్టుబడి ద్వారా దేశవ్యాప్తంగా డేటా కేంద్రాలు, శిక్షణా కార్యక్రమాలు, పరిశోధనా భాగస్వామ్యాలు, స్టార్ట్‌అప్‌లకు మద్దతు వంటి పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంస్థ తెలిపింది. భారత్‌లో ఇప్పటికే ఉన్న టెక్ సామర్థ్యాలు, యువతలో ఉన్న ప్రతిభ, ప్రభుత్వ సంస్కరణలు అవుతున్నందున ఈ పెట్టుబడి మరింత ప్రాభవంతో ఉపయోగపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయంతో భారతదేశం గ్లోబల్ ఏ ఐ మ్యాప్‌పై మరింత స్పష్టమైన నాయకత్వ స్థాయికి ఎదుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## సాధారణ స్థితికి విమాన సేవలు




విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికుల లగేజీని వారికి అప్పగించామని.. మిగతా లగేజీని డెలివరీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పింది. మంగళవారం కంపెనీ 1800 విమానాలను నడుపుతుందని ఇండిగో తెలిపింది. బుధవారం నుంచి 1900 విమానాలను నడిపేందుకు ప్లాన్ చేసింది. ఆన్ టైమ్ పనితీరు సైతం సాధారణ స్థితికి చేరుకుందని ఇండో పేర్కొంది. ప్రయాణికుల కోసం పూర్తి రీఫండ్ ప్రక్రియను ఎయిర్‌లైన్ ఆటోమేటెడ్ విధానంలోకి మార్చింది. కంపెనీ వెబ్‌సైట్‌లో ఒక సాధారణ ప్రక్రియ ద్వారా పూర్తి చేయవచ్చని తెలిపింది. ప్రయాణికులు తప్పనిసరిగా ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందుగా వెబ్‌సైట్‌లో విమానం లెటెస్ట్ అప్‌డేట్‌ను తనిఖీ చేయాలని ఇండిగో విజ్ఞప్తి చేసింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యంపై కంపెనీ విచారం వ్యక్తం చేసింది. ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభం తర్వాత విమానయాన సంస్థ మళ్లీ తన కాళ్లపై నిలబడిందని తెలిపారు. తమతో పాటు ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్నారని.. వారికి కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరుతున్నట్లు పేర్కొన్నారు. విమాన ప్రయాణం

అందం ఏంటంటే.. ఇది ప్రజలు, భావోద్వేగాలు, ఆశయాలను ఒకే చోటకు చేర్చుతుందన్నారు. ప్రయాణికులంతా వివిధ కారణాలతో ప్రయాణిస్తుంటారని.. కానీ ఇందులో వేలాది మంది తమ ప్రయాణాలను కొనసాగించలేకపోయారని.. ఇందుకు హృదయ పూర్వక క్షమాపణలు కోరుతున్నానన్నారు. తాము విమానాల రద్దును నివారించలేకపోయామని.. తమ ఇండిగో బృందం కష్టపడి పని చేస్తుందని హామీ ఇస్తున్నామన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం తమ ప్రధాన ప్రాధాన్యత అన్నారు. ప్రతిరోజు పెద్ద ఎత్తున రీఫండ్‌లు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

విమానాశ్రయాలలో చిక్కుకున్న లగేజీని ప్రయాణీకుల ఇండ్లకు డెలివరీ అవుతోందని.. మిగతా లగేజీని సైతం త్వరలో కస్టమర్ల ఇళ్లకు డెలివరీ చేస్తారన్నారు. కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉన్నామని.. సంక్షోభం ఉన్నప్పటికీ తమ సేవలను వినియోగించుకుంటున్నారని.. విమానాలను బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. ఇది తమకు ప్రోత్సాహకరంగా ఉందని.. తాము తప్పుల నుంచి పాఠాలను నేర్చుకున్నామన్నారు. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని.. ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకారం అందిస్తున్నానని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో క్షమాపణలు స్వీకరించి.. తమకు మద్దతు ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు చెబుతున్నానని ఎల్బర్స్ చెప్పుకొచ్చారు.

## మణిపూర్‌లో వీరశహీదులకు అస్సాం రైఫిల్స్ నివాళి



గుర్తుచేసుకుంటూ, వారి త్యాగం దేశ సైనిక చరిత్రలో ప్రత్యేక పుటగా నిలిచిపోతుందని సైనిక అధికారులు పేర్కొన్నారు. అస్సాం రైఫిల్స్ సిబ్బంది తమ సహచరుల కలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మరోసారి స్పష్టంగా వ్యక్తం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు సైన్యంలో ఉన్న ఐక్యత, సేవాభావాన్ని మరింత బలపరుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. తమ జీవితాలను దేశ భద్రత కోసం అర్పించిన సైనికులు ప్రతి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తారని, వారి వీరోచిత గాథలు సైన్యంలో సేవచేయాలన్న స్ఫూర్తిని యువతలో పెంచుతాయని సైనిక వర్గాలు పేర్కొన్నాయి. మోదీ, తెంగ్నూపాల్ ప్రాంతాల్లో జరిపిన ఈ నివాళి కార్యక్రమాలు మణిపూర్ ప్రజలు, సైనికుల మధ్య అనుబంధాన్ని మరింత దృఢతరం చేశాయి.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి






అధికారులకు సూచించారు. ధైర్యం, విద్య, ఉపాధి మహిళల పురోగతికి మూలాధారాలు అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత, విద్య, ఉపాధి కోసం సమగ్ర చర్యలు తీసుకుంటోందని, మహిళలు ధైర్యంగా ఉండాలని, తమ ప్రతిభను నమ్ముకొని ముందుకు సాగాలని, స్వశక్తితో పైకి రావడమే వారి జీవిత విజయానికి పునాది అని తెలిపారు. శక్తి సదన్ ద్వారా చదివి, ఉద్యోగాలు సాధించిన మహిళలపై ప్రశంసలు కురిపించారు. వసతి గృహం నుంచే చదివి నలుగురు పోలీస్ శాఖలో, నలుగురు నర్సింగ్ రంగంలో, ఐసిడీఎస్ విభాగంలో ఉద్యోగాలు సాధించారని పేర్కొంటూ, వారు స్ఫూర్తిదాయక వ్యక్తులని అభివర్ణించారు. ప్రస్తుతం పలువురు యువతులు డీఎస్సీ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎన్జీవో ప్రతినిధులు వసతి గృహానికి స్వంత భవనం కోసం స్థల కేటాయింపు అవసరమని విజ్ఞప్తి చేయగా, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, శక్తి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి విజయరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణల వేగం



పరిష్కారంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించారు. గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1 వరకు మొత్తం 5,28,217 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో 4,55,189 ఫిర్యాదులు పరిష్కరించబడినట్లు, మరో 73 వేల గ్రీవెన్సులు పరిశీలనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు వేగవంతమైన సేవలందించడమే రాబోయే నెలల్లో ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

## ఇది న్యాయవ్యవస్థను బెదిరించే ప్రయత్నమే

న్యాయమూర్తిపైనా అభిశంసన ప్రతిపాదన తీసుకురాలేదని తెలిపారు. కేవలం తీర్పుపై న్యాయపరమైన పునఃపరిశీలన మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఓ మాజీ సీజేఐ హిందూ భక్తుల విశ్వాసాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అదే ఆ మాజీ సీజేఐపై న్యాయవాది విమర్శలు చేస్తే మాత్రం అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకుని రాజకీయ పార్టీలు.. ఇప్పుడు హిందూ ఆలయానికి చెందిన భూమిలో దీపం వెలిగించడం, సంప్రదాయాలను పాటించడం భక్తుల హక్కు అని తీర్పు ఇచ్చిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. ఆ తీర్పునకు ప్రతిగా డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి ఎంపీలు 120 మందికిపైగా న్యాయమూర్తి అభిశంసనకు నోటీసులు ఇవ్వడం రాజకీయ బెదిరింపులేనని స్పష్టం చేశారు.

భారత రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తిని తొలగించాలంటే 'సాక్ష్యాలతో నిర్ధారిత దుర్వినియోగం లేదా అశక్తత' అవసరమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేవలం ఒక తీర్పు నచ్చలేదన్న కారణంతో ఇంపీచ్‌మెంట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ బెదిరింపేనని అన్నారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలపై కేసుల్లో తీర్పులు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్న సందేశాన్ని పంపే ప్రయత్నమే ఇదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ముప్పుగా మారుతున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాలంటే సంస్థాగత మద్దతు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయ వ్యవహారాలను భక్తులే స్వయంగా నిర్వహించుకునేలా సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు అవసరమని స్పష్టం చేశారు. రాజకీయ జోక్యం లేకుండా, మతపరమైన వ్యవహారాలు శాంతియుతంగా సాగేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ క్రియేటివ్ ఎకానమీకి గ్లోబల్ అవకాశాలు

ఆయన విస్తృత చర్చలు నిర్వహించారు. రాష్ట్ర యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించే దిశగా ఈ సమావేశం ముఖ్య అడుగుగా నిలిచింది. మంత్రి లోకేష్ మాట్లాడుతూ, అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా, ప్రపంచస్థాయి వినోద–సృష్టి నగరంగా (ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ) తీర్చిదిద్దే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను క్రియేటివ్ ఎకానమీ కేంద్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 'క్రియేటర్ ల్యాండ్' ప్రాజెక్ట్కు కాన్వా భాగస్వామ్యం అందించాలన్న ఆహ్వానాన్ని ఆయన అందించారు. డిజిటల్ డిజైన్, క్రియేటివ్ నైపుణ్యాలు, కంటెంట్ నిర్మాణయిఇవి భవిష్యత్ ఉద్యోగాల్లో కీలకమైన నైపుణ్యాలుగా మారుతున్నాయని, ఈ రంగాల్లో లక్షలాది మంది యువతకు శిక్షణ, అవకాశాలు అందించాలన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. "క్రియేటివ్ రంగం అనేది ఆర్థికాభివృద్ధికి కొత్త ఇంధనం. కాన్వా వంటి ప్రపంచ స్థాయి వేదికలు యువతకు నైపుణ్యాలు నేర్పడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన అన్నారు. అమరావతి గ్లోబల్ స్థాయి నవీన కేంద్రంగా ఎదుగుతోందని, ప్రభుత్వం సృజనాత్మక పరిశ్రమలకు మౌలిక వసతులు, పెట్టుబడులు, శిక్షణ కేంద్రాలు అందించేందుకు సిద్ధంగా ఉందని లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో క్రియేటివ్ రంగం వాటా భారీగా పెరగబోతుందనే నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేశారు.

## ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంతో చంద్రబాబు ఫస్ట్



కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. వైఎస్ జగన్ హయాంలో ఏపీ జీడీపీ వేగంగా పెరిగి సంపద సృష్టిస్తే దానిని చంద్రబాబు ప్రభుత్వం వాడుకుంటుందని ఆరోపించారు. మూలధన పెట్టుబడి ఎవరి హయాంలో ఎక్కువ ఉందో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని లక్షా 91 వేల కోట్ల ఆస్తులను తాకట్టు పెట్టి 9 వేల కోట్లు అప్పు తెచ్చారని పేర్కొన్నారు. 18 నెలల కాలంలో 2 లక్షల 66 వేల 516 కోట్లు అప్పు తీసుకొచ్చి డబ్బు ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. ప్రజల రక్తాన్ని తాగుతూ అప్పులు చేస్తున్నారని, దేశానికి ధాన్యగారంగా పేరున్న ఆంధ్రప్రదేశ్‌ను భ్రష్టుపట్టించారని పేర్నినాని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు





మనగళం, కర్నూలు సిటీ : మాజీ సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి జన్మదిన వేడుకలు కర్నూలు నగరంలో మంగళవారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగర మేయర్ బి. వై రామయ్య ఆధ్వర్యంలో తన క్యాంప్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, ఎస్వీ విజయ మనోహరి, వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు ఈ సందర్భంగా వైఎస్ భారతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్వీ విజయ మనోహరి ఆధ్వర్యంలో : వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయంలో వైఎస్ భారతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకురాళ్లు, మహిళా కార్పొరేటర్లతో కలిసి ఎస్వీ మనోహరి కేక్ కట్ చేశారు. ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. వైఎస్ భారతికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. వైఎస్ భారతి దీర్ఘాయుష్షుతో, ఆరోగ్య సౌభాగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# నకిలీ మందులను అరికట్టాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



మనగళం, కర్నూలు సిటీ : నకిలీ మందుల ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కర్నూలు, విశాఖపట్నం రీజనల్ లేబరేటరీలు, 9 డిప్యూటీ డైరెక్టర్, ఏడీ కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ నూతన భవనాలను, లేబరేటరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా మందులను పరీక్షించి, అనవసర మందులు, నకిలీ మందులు నియంత్రించబడి, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందుతాయని తెలియజేశారు. కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నూతనంగా రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్, రీజనల్ లేబరేటరీ భవనాలను లాంఛనంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఔషధ దుకాణాల యజమానులతో మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన మందులను అమ్మ రాదన్నారు. ప్రజలు యాంటీ బయాటిక్స్ ను అధిక మోతాదులో, వారి ఇష్టానుసారం దుకాణాల నుండి కొని వాడుతున్నారని, దీంతో ఇతర రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే వాటిని అమ్మరాదని కలెక్టర్ దుకాణాల యజమానులను కోరారు. వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ల ద్వారానే మందులనే ప్రజలకు అందించాలని కోరారు. మరి కొద్ది రోజుల్లో ఈ లేబరేటరీకి ఇంకా అత్యాధునిక పరికరాలు వస్తాయని తెలిపారు. ఇక్కడకు అన్ని జిల్లాల నుండి వచ్చే మందులను పరీక్షించి, నకిలీ మందులు, కాలం చెల్లిన మందు ల వివరాలు ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాల కృషి చేస్తూ ఉన్నదని, అందులో భాగంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ప్రతి అనారోగ్య సమస్యకు మందులు వాడుతున్నారని, దానిని తగ్గించుకోవాలని, ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనే అవకాశమే లేదని, కానీ మన దగ్గర విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారని, దీనిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఔషధ దుకాణాల యజమానులను కోరారు. లాబరేటరీ ని ప్రారంభించిన అనంతరం పరికరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ భాస్కర్,డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ నాగ కిరణ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ హరిహర తేజ, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ శాఖలో పనిచేసే ఉద్యోగులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి వేతన సవరణ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సీఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ సహకార సంఘాల్లో పని చేసే ఉద్యోగస్తులు సమస్యలు గత అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశఆరు. గ్రాటిట్యూ సక్రమంగా ఇవ్వడం లేదని, 62 సంవత్సరాలకు రిటైర్మెంట్ వయస్సు ఉండాలన్నారు. ప్రతి ఉద్యోగికి 20 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి, ఈ ఉద్యోగస్తుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. 2019వ సంవత్సరం తర్వాత వ్యవసాయ సహకార సంఘంలో కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 36 ను తప్పకుండా అమలు పరచాలని కోరారు. సహకార సంఘాల్లో ఉన్నటువంటి అన్ని రకాల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, కల్లూరు మండల రైతు సంఘం రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణ నాయక్, బి రాముడు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల స్నేహ పూర్వక పథకంపై అవగాహన సదస్సు






మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, పంచాయతీరాజ్, లేబర్ , ఆరోగ్య శాఖ, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లి ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ సమన్వయంతో కర్నూలు నగరం ఓల్డ్ కంట్రోల్ రూమ్ దగ్గర గల దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు పిల్లల స్నేహపూర్వక పథకం 2024 పై ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షుడు జి. కబర్ధి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ పిల్లల కోసం– పిల్లల స్నేహపూర్వక పథకం 2024 అనేది పిల్లలకు, ముఖ్యంగా వికలాంగుల పిల్లలకు న్యాయపరమైన సేవలు, హక్కులు, నిపుణులైన న్యాయ నిపుణుల సహాయన్ని పొందేలా ఏర్పాటు చేసినా ఒక పథకమని తెలిపారు. ఇది వారికి న్యాయం అందుబాటులో ఉండేలా రక్షణ, గౌరవాన్ని అందించడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుంది అని తెలిపారు. ఈ పథకం ద్వారా పిల్లల కోసం ప్రత్యేక న్యాయ సేవలు, స్నేహపూర్వక వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాల పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల పిల్లలు ముఖ్యంగా అనగారిన బలహీన వర్గాల పిల్లలు, వికలాంగ పిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారు అని తెలిపారు. అనంతరం కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, పిల్లల హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటుచేసిన స్టాల్ నందు పిల్లలందరికీ ఉచిత వైద్య పరీక్షలు జరిపి వారికి తగిన మందులు అందిస్తారని తెలిపారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా విద్యాధికారి శామ్యూల్ పౌల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ రావు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, దామోదరం సంజీవయ్య మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ విజయనిర్మల, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**– నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు**
**– ఆస్పరికి రానున్న సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**




మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం జిల్లావ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాలలో చేపట్టే నిరసనలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. కర్నూలులని సీఆర్ భవన్ నందు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శులు ఎస్. మునెప్ప, లెనిన్ బాబు తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆస్పరి నిర్వహించే నిరసన కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారన్నారు. జిల్లాలో అధిక వర్షాలు తుఫానులు కారణంగా రైతుల పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అని, రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10 న చేపట్టే నిరసనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఉపయోగించుకోవాలి




**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రతి సోమవారం మండల కేంద్రాలలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రజలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు అన్ని రెవెన్యూ డివిజినల్ కార్యాలయాలు, మండల రెవెన్యూ కార్యాలయాలలో ఉదయం 10.30గం నుండి మధ్యాహ్నం 1.30 గం వరకు ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంతో దూరము నుండి ఎన్నో ఇబ్బందులు పడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పెద్దఎత్తున ప్రజలు వస్తున్నారని, ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నందున ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను లిఖిత పూర్వకంగా తీసుకువెళ్లి అధికారులను కలవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర శాఖల మండల స్థాయి అధికారులు అందరూ కలిసి పాల్గొంటారని, ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి సంబంధిత శాఖకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల అర్జీలకు రసీదు ఇవ్వడం జరుగుతుందని, రసీదులో పొందుపరచబడిన విధంగా నిర్దేశిత గడువు లోపు ప్రజల సమస్యను సంబంధిత అధికారి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు మండల స్థాయి, డివిజనల్ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సిబిల్ స్కోర్ పడిపోవాలంటే చేసే నాలుగు తప్పులు..

మనగళం, మీ ఆర్థిక స్థితిని బయటపెట్టే ముఖ్యమైన సూచిక సిబిల్ స్కోర్. బ్యాంకుల్లో రుణం కావాలన్నా, క్రెడిట్ కార్డు తీసుకోవాలన్నా ముందు చూసేది ఈ స్కోర్నే. అందుకే దాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. కానీ చాలామంది సిబిల్ స్కోర్ను అవసరమైనప్పుడే చూసి, మిగతా రోజుల్లో పట్టించుకోరు. ఇలా నిర్లక్ష్యం చేయడం పెద్ద సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా క్రెడిట్ స్కోర్ను ఒక్కసారిగా పడగొట్టే నాలుగు పనులు తప్పించుకోవాల్సిందే.

ఎక్కువ క్రెడిట్ కార్డు వినియోగం

మీ కార్డు లిమిట్లో 30 శాతం వరకు మాత్రమే వాడితే మీ స్కోర్కు మంచిది. కానీ 60–80 శాతం వరకూ వినియోగిస్తే సిబిల్ పడిపోతుంది. “మినిమం బిల్లు చెల్లిస్తే సరిపోతుంది” అనుకునే అలవాటు కూడా ప్రమాదమే. వినియోగం ఎక్కువగా ఉన్నా, చెల్లింపులు తక్కువగా చేసినా స్కోర్పై నేరుగా ప్రభావం చూపుతుంది.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

– పెండింగ్ ట్రాఫిక్ చలానాల కేసులు సెటిల్ చేసుకునే అవకాశం– జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి రాజేంద్రప్రసాద్ మంగళవారం స్థానిక మున్సిఫ్ కోర్టుహాల్ లో జుడిషియల్ అధికారలు, పోలీస్ అధికారులతో జాతీయ లోక్ అదాలతో పై సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశానుసారముగా ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘించిన వారు తమపై ఉన్న పెండింగ్ ట్రాఫిక్ చలానాలను జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకొని, సదరు జురడిక్షన్లో ఉన్న జాతీయ లోక్ అదాలత్ బెంచ్ లో కాంపౌండ్ చేసుకోగలరని ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. పోలీసులు కోర్టులో ఉన్న పెండింగ్ ట్రాఫిక్ చలానా కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీలు అనిల్ కుమార్, అనూష, అపర్ణ, కర్నూల్ టౌన్ డీఎస్పి బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఇన్స్పెక్టర్లు, యస్ ఐ లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై హింసను అరికట్టండి



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కె అరుణ డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూల్ నగరంలోని కెవిఆర్ కళాశాలలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ రచయిత కళ్యాణ్ దుర్గం స్వర్ణలత, కెవిఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రభు, అరుణ మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల పైన యువతులపైన మహిళలపై హింస రోజురోజుకు పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ చట్టాలు ఉన్నాయని చెబుతున్నా ఆచరణలో అవేవీ మహిళలకు భద్రత కల్పించలేకపోతున్నాయని ఆరోపించారు. విద్యార్థి దశ నుంచే చైతన్యవంతులుగా బాలికలు తయారు కావాలని కోరారు. విద్యార్థినుల ఎదుగుదలకు ఇంటర్మీడియట్ మొదటి మెట్టని ఇక్కడి నుంచే మంచి లక్ష్యం ను నిర్దేశించుకోవాలని సూచించారు. మీ తల్లిదండ్రులు కోరుకున్నట్టు ఉన్నత స్థాయికి చేరుకోలని కోరారు. ఈ మధ్యకాలంలో మద్యం మత్తు పదార్థాలు విద్యార్థుల చుట్టూ తిరుగుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటి వ్యసనాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పద్మ, కోశాధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అప్రూవల్ లేకుంటే చర్యలు తప్పవ్

– మూడురోజుల్లో అప్రూవల్ కు దరఖాస్తు చేసుకోవాలి – కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : బిల్డింగ్, ల్యాండ్ అప్రూవల్ కు మూడు రోజులలో దరఖాస్తు చేసుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను కుడా చైర్మన్ అయిన తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లాలో కుడా పరిధిలోకి వచ్చే 14 నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను సందర్శించానని గుర్తు చేశారు. అయితే కొంతమంది భవన నిర్మాణములను కూడా వారి అనుమతి లేకుండా అప్రూవల్ లేకుండా బిల్డింగులు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా మంత్రాలయంలో చాలామంది ఇంటి నిర్మాణాలతో పాటు లార్జీలను నిర్మించారన్నారు. ఇలాంటి వారికి గతంలో కూడా చెప్పడం జరిగిందని, అప్రూవల్ తీసుకొని భవన నిర్మాణాలను చేపట్టవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నేటి వరకు కూడా కొంతమంది అనాథరైజుడ్ గా నిర్మాణాలు చేపట్టడమే కాక గతంలో పంచాయతీ ద్వారా అనుమతులు పొంది ఉన్నామని బుకాయిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ అనుమతి కేవలం ఇండ్లకు మాత్రమే వర్తిస్తుందని, కమర్షియల్ షాపులకు లాడ్జీలకు వర్తించదన్నారు. అందువల్ల అలాంటి యజమానులు గ్రామపంచాయతీ అనుమతులకు సంబంధం ఉండదన్నారు. ఇప్పటికైనా కూడా అప్రూవల్ తీసుకొని రెన్యూవల్ చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా భవన యజమానులకు లాడ్జి యజమానులకు విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రభుత్వము మూడు మాసాలు సమయం ఇచ్చినప్పటికిని కొంతమంది నిర్లక్ష్య ధోరణితో నేటి వరకు కూడా కు చెల్లించవలసిన మొత్తాన్నిచెల్లించకుండా ఉన్నారు. ఇప్పటివరకు వారు అప్రూవల్ కోసం అనుమతి తీసుకుంటారని వేచి చూశామని, చివరిగా మూడు రోజుల టైం ఇస్తున్నామన్నారు. ఈలోగా కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయానికి వచ్చి అప్రూవల్ రుసుము చెల్లించి వారి నిర్మాణాలను కొనసాగించుకోవాలని సూచించారు. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు



మనగళం, కర్నూలు సిటీ : విశ్వ హిందూ పరిషత్, మాతృ శక్తి ఆధ్వర్యంలో జరుగుతున్న "నషాముక్త అభియాన్" లో భాగంగా మంగళవారం కేవీఆర్ కళాశాల సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపల్ పార్వతి మాట్లాడారు. భారతదేశం నేడు అత్యధికంగా యువశక్తి కలిగి ఉన్నదని, ఆ యువత సరియైన దారిలో నడవకుండా వ్యసనాల బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువులు నేర్పిన విద్యను చక్కగా నేర్చుకొనే యువతకు ఏఐ టెక్నాలజీ ఆధారంగా ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని తమ జీవితాలను సరైన మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని, భారతదేశం "విశ్వ గురువు" గా నిలపడం కోసం నేటి యువత అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ సాహిత్య, విశ్వహిందూ పరిషత్తు మాతృ శక్తి రాష్ట్ర కో కన్వీనర్ శ్రీమతి జంపాల రాధిక, విశ్వహిందూ పరిషత్ దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ పూరి లక్ష్మి, విశ్వహిందూ పరిషత్ విభాగ్ మాతృశక్తి కన్వీనర్ మాళిగి పావని తదితరులు పాల్గొన్నారు.




వాసవీ మహిళా కళాశాలలో: నషాముక్త అభియాన్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం వాసవి మహిళా కళాశాలలో విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి విభాగ కన్వీనర్ మాళిగి పావని మాట్లాడారు. విద్యార్థులుగా అత్యంత శ్రద్ధతో చదువును విజ్ఞానాన్ని సమర్థించాలన్నారు. జనాభాలో సగం ఉన్న స్త్రీ లు ఇప్పటికే అన్ని విభాగాల్లో ప్రతిభను కనపరుస్తున్నారని, ఇంకా చాలా విభాగాల్లో తమ ప్రతిభను కనపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి సమయంలో మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర మాతృ శక్తి కన్వీనర్ గౌరీ, విశ్వహిందూ పరిషత్ రాఘవేంద్ర స్వామి ప్రకండ మాతృశక్తి కన్వీనర్ గూడూరు రాధ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మనగళం, కర్నూలు సిటీ : స్థానిక డీసీసీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు.... సోనియా గాంధీ త్యాగాలను గుర్తు చేశారు. ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి వ్యక్తిత్వమని కొనియాడారు. కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమన్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏ సూర్య ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, కాంగ్రెస్ నాయకులు రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, మాలిక్ భాష, యు శేషయ్య, ఎజాజ్ అహ్మద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు అటల్ బిహారి వాజ్ పేయి



మనగళం, కర్నూలు సిటీ : దివంగత ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజపేయి దేశానికి అంకితభావంతో సేవలందించిన మహనీయుడని బీజేపీ నేతలు వేల్పుల గోపాల్, రంగస్వామి, సందడి సుధాకర్, ఉమామహేశ్వరప్ప, శ్రీనివాసులు, మదన మోహన ఆచారి, శ్రీనివాసులు, మాసుమ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్ లో ఏర్పాటు చేయనున్న వాజపేయి విగ్రహ ప్రదేశాన్నినాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ సందేశ్ యాత్ర లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో అటల్ బిహారి వాజపేయి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారన్నారు. ఈ మేరకు శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్ లో ఏర్పాటు చేయనున్న వాజపేయి విగ్రహ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

## ద్విచక్రవాహనాలు దొంగలించిన వ్యక్తి అరెస్టు

– 42 బైక్ లు స్వాధీనం



మనగళం, కర్నూలు క్రైం : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న వ్యక్తి ని కర్నూలు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. గత పది రోజుల కింద కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ద్విచక్ర వాహనం కనబడకుండా పోవడంతో కర్నూలు మూడవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన కర్నూల్ పోలీసులు అనంతపురం జిల్లా కక్కలపల్లికి చెందిన పోతుల జాకబ్ (39) దొంగలించినట్లు గుర్తించారు. జాకబ్ ను విచారించగా మొత్తం 42 ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. 42 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఆసుపత్రిలో హడావిడిగా ఉన్న వ్యక్తుల వాహనాలపై నిందితుడు జాకబ్ దృష్టి పెట్టి వారి వాహనాలు దొంగలించేవాడని కర్నూల్ డిఎస్పీ తెలిపారు.

బుధవారం
10 - 12 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## ఇందిరా గాంధీ జయంతి: భారత దేశ నిర్మాణంలో అజరామర నాయకత్వం - ఇనుప మేడం చూపించిన దారి

ఈ రోజు భారతరాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకురాలు, మాజీ ప్రధానమంత్రి ఇందిరా ప్రియదర్శిని గాంధీ జయంతి. దేశ నిర్మాణం, సంక్షోభ సమయాల్లో తీసుకున్న నిర్ణయాలు, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి తీసుకువచ్చిన గౌరవం ఇవన్నీ ఆమెను భారత రాజకీయాల్లో అజరామర వ్యక్తిత్వంగా నిలబెట్టాయి. భారతదేశాన్ని ప్రపంచ వేదికపై బలమైన స్వరంగా నిలబెట్టిన నాయకురాలు ఎవరు అంటే, అందరూ ఒక్కసారిగా గుర్తుచేసేది ఇందిరానే.

ఇందిరా గాంధీ దేశాన్ని నడిపిన కాలం అత్యంత క్లిష్టమైనది. ఆర్థిక సమస్యలు, అంతర్గత అల్లర్లు, అంతర్జాతీయ ఒత్తిడులు దేశాన్ని పరీక్షించిన కాలంలో ఆమె చూపిన ధైర్యం అపూర్వం. 1971లో బెంగాల్ శరణార్థుల సంక్షోభం, పాకిస్తాన్‌తో యుద్ధం వంటి పరిస్థితుల్లో ఆమె తీసుకున్న నిర్ణయాలు కేవలం రాజకీయ నాయకత్వం కాదుదేశాన్ని రక్షించాలనే ధృఢనిశ్చయానికి నిలువు దర్పణం. ఈ యుద్ధ ఫలితంగా బంగ్లాదేశ్ అనే కొత్త దేశం పుట్టుకొచ్చింది. ఆ విజయంతో భారతదేశ ప్రతిష్ట ప్రపంచంలో అమితంగా పెరిగింది. అప్పటి అమెరికా ప్రెషర్‌ను లెక్కచేయకుండా దేశ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం ఆమె నాయకత్వ సందర్భంలో అత్యంత ప్రస్తావనీయ ఘట్టం.

దేశాన్ని పరిశ్రమల వైపు నడిపేందుకు పలు రంగాలను జాతీయాకరించిన సందర్భంలో ఆమె ఆర్థిక దూరదృష్టి స్పష్టమవుతుంది. బ్యాంకుల జాతీయాకరణతో గ్రామీణ భారతానికి క్రెడిట్ ద్వారాలు తెరుచుకున్నాయి. మహిళల స్వావలంబన, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి అంశాల్లో కూడా ఆమె చూపిన ఆసక్తి పేదల మనస్సుల్లో ఆమెను 'మాతృస్వరూపం'గా నిలబెట్టింది. 'గరీబీ హటావో' నినాదం కేవలం ఎన్నికల నినాదం కాకుండా, అప్పటి భారతదేశంలోని అసమానతలను తగ్గించే ప్రయోగానికి ప్రాథమిక అస్త్రం అయింది.

అంతర్జాతీయ వేదికపై ఇనుప మేడం ప్రతిష్ట వేరే స్థాయిలో నిలిచింది. గ్లోబల్ సౌత్‌కు ఆమె స్వరం భారతదేశాన్ని మూడో ప్రపంచ దేశాల నాయకత్వ స్థానం వైపుకు నడిపించింది. అణ్వస్త్ర విధానంలో భారతదేశం స్వయంప్రతిపత్తిని కాపాడేందుకు ఆమె చేసిన కృషి కూడా కీలకం. 1974లో పోఖ్రాన్ పరీక్షలతో భారతదేశం అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశంగా ప్రపంచానికి ప్రకటించింది. ఇది ప్రమాదకర నిర్ణయం అయినప్పటికీ, దేశ భద్రత, భవిష్యత్ వ్యూహాలలో దీని ప్రాధాన్యత అపారం. ఇందిరా గాంధీ నాయకత్వంపై విమర్శలు కూడా ఉన్నాయి అత్యవసర పరిస్థితి వంటి నిర్ణయాలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో తీవ్రమైన చర్చలకు కారణమయ్యాయి. కానీ ఆమె నాయకత్వ గాథలో ఓ విషయం మాత్రం ఎవరూ తిరస్కరించలేరు: ఆమె ధైర్యం, సంకల్పం, ప్రజాస్వామ్యం మరియు దేశాభివృద్ధిపై ఆమెకున్న అచంచల నిబద్ధత. ఆమె దేశ ప్రయోజనాల కోసం ఎంతటి ఒత్తిడి వచ్చినా వెనక్కి తగ్గని నాయకురాలు. ఆమె మరణం కూడా దేశానికి ఒక పెద్ద దెబ్బే. అయినప్పటికీ, ఆమె చూపిన మార్గం, తీసుకున్న ధైర్య నిర్ణయాలు, నిర్మించిన శక్తివంతమైన దేశ పాత్ర ఇప్పటికీ భారత రాజకీయాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఒక మహిళగా రాజకీయాల్లో అత్యున్నత అధికారాన్ని చేపట్టి దాన్ని సమర్థంగా వినియోగించిన ప్రథమ నాయకురాలిగా ఆమెకు ఉన్న గౌరవం అపురూపం. ఇందిరా గాంధీ పుట్టినరోజు కేవలం ఒక రాజకీయ నాయకురాలి జయంతి కాదుబీ దేశ ఆత్మవిశ్వాసం, ధైర్యం, స్వయంప్రతిపత్తి, సంకల్పబలయి%ఖశ్రీశ్రీ తీశీశ్రీశ్రీవఎ ఱత్‌శీ శీఱవ జూవతీ-ంశీఅ%ఱఅన్న భావానికి గుర్తుగా నిలిచే రోజు. ఆమె చూపిన దారిలో భారతదేశం నడిచిన సంవత్సరాలు దేశానికి దృఢ పునాదులను సమకూర్చాయి. ఈ రోజు భారతరాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకురాలు, మాజీ ప్రధానమంత్రి ఇందిరా ప్రియదర్శిని గాంధీ జయంతి. దేశ నిర్మాణం, సంక్షోభ సమయాల్లో తీసుకున్న నిర్ణయాలు, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి తీసుకువచ్చిన గౌరవం ఇవన్నీ ఆమెను భారత రాజకీయాల్లో అజరామర వ్యక్తిత్వంగా నిలబెట్టాయి. భారతదేశాన్ని ప్రపంచ వేదికపై బలమైన స్వరంగా నిలబెట్టిన నాయకురాలు ఎవరు అంటే, అందరూ ఒక్కసారిగా గుర్తుచేసేది ఇందిరానే. ఇందిరా గాంధీ దేశాన్ని నడిపిన కాలం అత్యంత క్లిష్టమైనది. ఆర్థిక సమస్యలు, అంతర్గత అల్లర్లు, అంతర్జాతీయ ఒత్తిడులు దేశాన్ని పరీక్షించిన కాలంలో ఆమె చూపిన ధైర్యం అపూర్వం. 1971లో బెంగాల్ శరణార్థుల సంక్షోభం, పాకిస్తాన్‌తో యుద్ధం వంటి పరిస్థితుల్లో ఆమె తీసుకున్న నిర్ణయాలు కేవలం రాజకీయ నాయకత్వం కాదుదేశాన్ని రక్షించాలనే ధృఢనిశ్చయానికి నిలువు దర్పణం. ఈ యుద్ధ ఫలితంగా బంగ్లాదేశ్ అనే కొత్త దేశం పుట్టుకొచ్చింది. ఆ విజయంతో భారతదేశ ప్రతిష్ట ప్రపంచంలో అమితంగా పెరిగింది. అప్పటి అమెరికా ప్రెషర్‌ను లెక్కచేయకుండా దేశ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయం ఆమె నాయకత్వ సందర్భంలో అత్యంత ప్రస్తావనీయ ఘట్టం. దేశాన్ని పరిశ్రమల వైపు నడిపేందుకు పలు రంగాలను జాతీయాకరించిన సందర్భంలో ఆమె ఆర్థిక దూరదృష్టి స్పష్టమవుతుంది. బ్యాంకుల జాతీయాకరణతో గ్రామీణ భారతానికి క్రెడిట్ ద్వారాలు తెరుచుకున్నాయి. మహిళల స్వావలంబన, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం వంటి అంశాల్లో కూడా ఆమె చూపిన ఆసక్తి పేదల మనస్సుల్లో ఆమెను 'మాతృస్వరూపం'గా నిలబెట్టింది. 'గరీబీ హటావో' నినాదం కేవలం ఎన్నికల నినాదం కాకుండా, అప్పటి భారతదేశంలోని అసమానతలను తగ్గించే ప్రయోగానికి ప్రాథమిక అస్త్రం అయింది. అంతర్జాతీయ వేదికపై ఇనుప మేడం ప్రతిష్ట వేరే స్థాయిలో నిలిచింది. గ్లోబల్ సౌత్‌కు ఆమె స్వరం భారతదేశాన్ని మూడో ప్రపంచ దేశాల నాయకత్వ స్థానం వైపుకు నడిపించింది. అణ్వస్త్ర విధానంలో భారతదేశం స్వయంప్రతిపత్తిని కాపాడేందుకు ఆమె చేసిన కృషి కూడా కీలకం. 1974లో పోఖ్రాన్ పరీక్షలతో భారతదేశం అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశంగా ప్రపంచానికి ప్రకటించింది. ఇది ప్రమాదకర నిర్ణయం అయినప్పటికీ, దేశ భద్రత, భవిష్యత్ వ్యూహాలలో దీని ప్రాధాన్యత అపారం. ఇందిరా గాంధీ నాయకత్వంపై విమర్శలు కూడా ఉన్నాయిఅత్యవసర పరిస్థితి వంటి నిర్ణయాలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో తీవ్రమైన చర్చలకు కారణమయ్యాయి. కానీ ఆమె నాయకత్వ గాథలో ఓ విషయం మాత్రం ఎవరూ తిరస్కరించలేరు: ఆమె ధైర్యం, సంకల్పం, ప్రజాస్వామ్యం మరియు దేశాభివృద్ధిపై ఆమెకున్న అచంచల నిబద్ధత. ఆమె దేశ ప్రయోజనాల కోసం ఎంతటి ఒత్తిడి వచ్చినా వెనక్కి తగ్గని నాయకురాలు.

# నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్తో చర్చించిన ఎమ్మెల్యే కోట్ల

మన గళండోన్ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గణియ ని మర్యాదపూర్వకంగా కలిసి డోన్ నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చర్చించారు. డోన్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు పలు ప్రజావసరాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే , వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వనరులు సమర్థంగా వినియోగించబడేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని కలెక్టర్ ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు.



# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగరాదు

- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
- డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించండి
- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మనగళం, మంత్రాలయం : రాఘవేంద్ర స్వామి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. మంత్రాలయం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మంగళవారం వార్షిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, పురోగతిపై కేసుల ఫైళ్లను తనిఖీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన బాధితులకు పోలీసులు అండగా నిలువాలని సూచించారు. ఎంతో నమ్మకంతో ప్రజలు మనదగ్గరికి వస్తుంటారని, వారి సమస్యను ఓపిగ్గా విని చట్టపరిధిలో న్యాయం చేయాలని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలన్నారు. కేసులు నమోదు చేసి , శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. ప్రాపర్టీ కేసులను చేధించాలన్నారు. రికవరీలు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళల చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలను పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఎమ్మిగనూరు డీఎస్పీ ఎమ్. ఎన్. భార్గవి, డీసీఆర్ బీ సీఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్

- మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన ప్రసాద్





మనగళం, వెలుగోడు : మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న ఓ వృద్ధురాలని కానిస్టేబుల్ ప్రసాద్ కాపాడిన ఘటన కాపాడిన ఘటన వెలుగోడులో చోటుచేసుకుంది. బండి ఆత్మకూరు మండలం ఎరుకల కాలనీకి చెందిన వృద్ధురాలు మతిస్థిమితం కారణంగా తిరుగుతూ వెలుగోడుకు చేరుకుంది. సోమవారం రాత్రి వెలుగోడు లోని వీధులలో తిరుగుతున్న వృద్ధురాలిని గమనించిన కానిస్టేబుల్ ప్రసాద్ ఆమెను తీసుకెళ్లి వృద్ధాశ్రమంలో చేర్పించారు. రాత్రంతా వృద్ధాశ్రమంలో ఉంచి తిరిగి మంగళవారం ఉదయం బండి ఆత్మకూరులోని వృద్ధురాలి నివాసం వద్దకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు కానిస్టేబుల్ ప్రసాద్ అప్పగించారు. కుటుంబ సభ్యులు కానిస్టేబుల్ ప్రసాద్ కు వృద్ధాశ్రమం నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. మరోసారి మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ ప్రసాద్ ను తోటి ఉద్యోగులు అభినందించారు.

# చిన్న మార్పుతో లక్షలు ఆదా..

హైదరాబాద్ , డిసెంబర్ 9 , మనగళం, : ఇల్లు కొంటే ఆనందమే కానీ, ఏళ్ల తరబడి ఈఎంఐలు కట్టాల్సి రావడం వల్ల మధ్య తరగతి కుటుంబాలు పడే ఒత్తిడి చాలా ఎక్కువ. అయితే చెల్లింపు విధానంలో ఒక చిన్న మార్పు చేస్తేనే, ఏళ్ల ముందుగానే లోన్ క్లోజ్ చేసుకోవచ్చు, పైగా లక్షల రూపాయలు సేవ్ చేసుకోవచ్చు. ఇదే విషయాన్ని ఆర్థిక నిపుణుడు నితిన్ కౌశిక్ ఒక సులభమైన చిట్కాతో వివరించారు.

సాధారణంగా అందరూ నెలకు ఒకసారి ఈఎంఐ చెల్లిస్తారు. సంవత్సరానికి మొత్తం 12 ఈఎంఐలు. కానీ నితిన్ కౌశిక్ చెప్పింది ఏమిటంటే నెలవారీగా కాదు.. ప్రతి 15 రోజులకు ఒకసారి చిన్న మొత్తాన్ని చెల్లించండి. అంటే నెలలో ఒక ఈఎంఐకు బదులుగా రెండు చిన్న ఈఎంఐలు చెల్లించాలి. ఇలా చేస్తే అద్భుతం జరుగుతుంది సంవత్సరానికి మీరు 26 సగం చెల్లింపులు (ప్రతి 15 రోజులకు రెండు) చేస్తారు. ఇవి కలిపితే 13 పూర్తి ఈఎంఐలకు సమానం. ఈ అదనపు ఈఎంఐ పూర్తిగా అసలు మొత్తాన్ని తగ్గించడానికే వెళుతుంది. ఫలితంగా: ఇంటి లోన్ మీద వడ్డీ చాలా వరకు తగ్గుతుంది కాలపరిమితి 20%-%30 ఏళ్ల నుంచి 6%-%7 సంవత్సరాలు తగ్గుతుంది మొత్తం మీద 12%-%18 లక్షలు వరకూ సేవ్ చేసుకునే అవకాశం ఉంటుంది ఇదంతా చేయడానికి బ్యాంక్‌తో వడ్డీ రేటుపై మళ్లీ చర్చలు అవసరం లేదు. లోన్ షరతులు మార్చాల్సిన పని లేదు. కేవలం చెల్లింపు పద్ధతినే రీ-అరేంజ్ చేస్తే సరిపోతుంది. అయితే ఒకటి మాత్రం జాగ్రత్తు ప్రతి బ్యాంక్ రెండు వారాల చెల్లింపులను అనుమతించదు. కాబట్టి ముందుగా మీ రుణదాత వద్ద ఇది అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. మొత్తం మీద చిన్న మార్పుతో పెద్ద మొత్తాన్ని ఆదా చేసుకునే అవకాశం ఇది. హెూమ్ లోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన స్మార్ట్ ప్లానింగ్ ఇదే.

# కోడుమూరు గ్రామంలోని హైదరాబాద్ వారిచే రైతులకు శిక్షణ కార్యక్రమం


మన గళం కోడుమూరు: నీరు మరియు భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ (వాలంతరి ) హైదరాబాద్ వారిచే కోడుమూరు గ్రామంలోని హైదరాబాద్ వారిచే రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు రైతులకు సూచనలు అందించారు. రైతు పొలంలో వాటర్ మీటర్ ఏర్పాటు చేసి కెమికల్ ఫార్మింగ్ ద్వారా పండిన పంటలో ఎంత నీరు ఎంత అవసరం అవుతుంది ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటలో ఎంత నీరు అవసరం అవుతుంది, అన్న డిఫరెన్స్ రైతులకు తెలియజేశారు. సమీకృత వ్యవసాయం చేయవలసినదిగా అనగా పాడి పంట రైతులు ఉంచుకొనడం ద్వారా రైతుకు భూమిని కాపాడడంతో పాటు ఆదాయం వస్తుందని తెలియజేశారు అలాగే నవధాన్యాలు సాగు చేయడం ద్వారా పొలంలో సేంద్రీయ కర్బనం పెరిగి భూమి సారవంతమై భూమిలో ఉండే మైక్రో ఆర్గానిజం పెరిగి దిగుబడి పెరుగును అని రైతులకు తెలియజేశారు ఇందులో భాగంగా మల్చింగ్ పద్ధతిలో అనగా నేలలోని తేమ ఆవిరి అయిపోకుండా మరియు కలుపు మొక్కలు పెరగకుండా మరియు అధిక ఉష్ణోగ్రతలకు నేల వేడెక్కకుండా ఎండు గడ్డి కప్పడం వంటి పద్ధతులను అవలంబించి పంట దిగుబడిని పెంచుకోవాలిసిందిగా తెలియజేశారు రైతులందరూ అంతర పంటలు సాగు చేసి నేల సారవతాన్ని మరియు నీటి వృథా అని అరికట్టాలని వారు రైతులకు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని %ూ.వా%. వరలక్ష్మి మరియు డైరెక్టర్( వాలంతరి ) విజయ సహాయ వ్యవసాయ సంచాలకులు, కర్నూల్ %చీ%. సాలు జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు, %వా%.వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారిని %వా%. అన్నపూర్ణ (వాలంతరి )ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి వివిధ మండలాల రైతులు మండల





వ్యవసాయ అధికారి మరియు సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (09.12.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీ సుబ్ర హ్మణ్య స్వామి వారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (09.12.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వర స్వామి వారికి నూతనవస్త్ర సమర్పణ, విశేష పుష్పా ర్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ వై. నాగేశ్వరరావు, పల్నాడు వారు ఈ రోజు (08.12.2025)న అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## యువతను దగా చేస్తున్న కూటమి సర్కార్

– వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని





మనగళం, కల్లూరు అర్బన్ : కూటమి సర్కార్ అన్ని వర్గాలను మాయమాటలతో మభ్యపెడుతోందని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. వైసీపీ యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో "యువత మేలుకో" కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు నగరంలోని హ్యాంగౌట్ హొటల్ కే ఎస్ ఆర్ కన్వెన్షనల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కర్నూలు నగర మేయర్ బీవై రామయ్యతో కలిసి కాటసాని హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటసాని యువతను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి హామీలను గాలికి వదిలేసిందని, యూవతను దగా చేస్తుందని విమర్శించారు. సూపర్ సిక్స్ అంటూ మాయమాటలతో గద్దెనెక్కిన పెద్దలు అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లుకు రూ. 10వేలు ఇస్తామంటూ మభ్యపెట్టి గద్దెనెక్కాక ఇళ్లకు పంపారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమిలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేక ఉల్లి, మామిడి, వేరుశనిగ వంటి పంటలు రోడ్డుపై పొసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం ఏ రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మా పార్టీ మీద, మా నాయకుల మీద అబాండాలు వేయడం సిగ్గుచేటన్నారు. 42వేల మెజారిటీతో గెలిచిన తనపై విమర్శల చేసే అర్హత కూటమి నాయకులకు లేదన్నారు. ఇండిపెండెంటుగా పోటీ చేసి చూడండి... నా సత్తా ఏంటో మీకు తెలుస్తుందని ఈసందర్భంగా కాటసాని సవాల్ విసిరారు. యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, జాబు క్యాలెండర్, స్కిల్ సెంటర్లో ఏర్పాటు, విద్య ఉపాధి అవకాశాలు, యువతకు విదేశీ విద్య ద్వారా అందానించాల్సిన ఆర్థిక సహాయం, వంటి అనేక హామీలు ఏమయ్యాయని కూటమి పెద్దలను ప్రశ్నించారు. స్కిల్ సెంటర్ ల ద్వారా వృత్తిపరమైన అవకాశాలను యువతకు అందిస్తామన్న కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. ఐటీ హబ్లు ఏర్పాటులో రాయలసీమకు పూర్తిగా అన్యాయం జరిగిందని, యువతకు అందించాల్సిన ఐటి హబ్ సెంటర్లు ఏర్పాటులో కూటమి ప్రభుత్వం కుటిల బుద్ధి చూపించిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితికి కూటిని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కూటమి సర్కార్ పై యువత తిరుగబడే సమయం దగ్గరలోనే ఉందని, యువ సత్తా చూపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైసీపీ కార్పొరేటర్లు, కర్నూలు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (09.11.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## మధ్యాహ్నం భోజనమును తనిఖీలు చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి : వై పుల్లయ్య





నందవరం డిసెంబర్ 9 మనగలం న్యూస్ : హాలహర్వి గ్రామమును సందర్శించి ఎంపీపీ స్కూలు మరియు జిల్లా పరిషత్తు హైస్కూలు సందర్శించి మధ్యాహ్న భోజనమును పరిశీలించడమైనది. క్వాలిటీ మైంటైన్ చేయకపోతే ఏజెన్సీ రద్దు చేయబడును అని హెచ్చరించారు. విద్యార్థులతో వారి యొక్క పుస్తక రీడింగ్ ఎలా ఉందో పరిశీలించారు. చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించి షెడ్ పరిసరాలను పరిశీలించి హరితరాయబారులకు %ణ2ణ% గార్బేజ్ కలెక్షను ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. సచివాలయమును సందర్శించి హాజరు పట్టీలు పరిశీలించి సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకోబడును అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శి సుజాత ఇంజనీరింగ్ అసిస్టెంట్ శశిధర్, గ్రామ నాయకులు గోవిందు నాగరాజు పాల్గొన్నారు.

# ఎర్రగుడిలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



మనగళం, కొలిమిగుండ్ల : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక వ్యాప్తి కోసం నిరంతరం నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా కొలిమిగుండ్ల మండలం, ఎర్రగుడి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు ధర్మ ప్రచారకులు నిత్యతృప్త దాస్ చే శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం భజన కార్యక్రమంతో ముగియనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుండం బాల సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, మద్దిలేటి అర్చకులు వరకుమార శర్మ, లలితమ్మ, మద్దిలేటి, కాతా గోపాల్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సిఆర్ఎంటి కు నవంబర్ నెల జీతాలు వెంటనే చెల్లించాలి- పుల్లన్న

- ఆదోని డివిజనల్ స్థాయి సోషల్ ఆడిట్ కార్యక్రమం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన సిఆర్ఎంటి లు.
- పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగం చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి.





నందవరం డిసంబర్ 9 మనంగళం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కర్నూలు జిల్లా సిఆర్ఎంటి ల నవంబర్ నెల జీతాలు జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే చెల్లించే లా చర్యలు తీసుకోవాలని ఏపీ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం జిల్లా నాయకులు పుల్లన్న, రంగన్న, యోహాను లు కోరారు. మంగళవారం ఆదోని డివిజనల్ విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, జి సి డి ఓ స్నేహలత ల ఆధ్వర్యంలో ఆదోని డివిజన్ స్థాయిలో సిఆర్ఎంటి లకు సోషల్ ఆడిట్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భోజన విరామ సమయంలో సిఆర్ఎంటిలు నల్ల బ్యాడ్జీలు ధరించి సమగ్ర శిక్ష ఉద్యోగులు సిఆర్ఎంటి లపై మొండి వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఏపీ సమగ్ర శిక్ష విద్యా శాఖలో కీలకపాత్ర పోషిస్తున్న సిఆర్ఎంటి లకు ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో జీతాలు నిలపడం ఎంతవరకు సమంజసమన్నారు. గత 14 సంవత్సరాలుగా విద్యాశాఖలో అన్ని అర్హతలు ఉన్న అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ సమగ్ర శిక్ష ద్వారా విద్యాశాఖ ద్వారా చేపడుతున్న 48 రకాల సేవలు అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు సమగ్ర శిక్షలు పనిచేస్తున్న సిఆర్ఎంటి ల పై బ్రహ్మాస్త్రం ప్రయోగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేసిన ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని, జీతాలు వెంటనే సిఆర్ఎంటి లకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, చిరు ఉద్యోగుల పట్ల తన మొండి వైఖరిని విడనాడాలన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిఆర్ఎంటి లను విద్యాశాఖలో విలీనం చేయాలని, అన్ని అర్హతలు ఉన్న సిఆర్ఎంటి లకు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లకు చెల్లిస్తున్న కనీస వేతనం రూ. 45000/- చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవీ విరమణ వయసు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల కు పెంచాలని, సిఆర్ఎంటి లకు డీఎస్సీ పరీక్ష నందు వెయిటేజ్ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు పుల్లన్న, మహబూబ్ బాషా, రమేష్ ఏపీ సి ఆర్ ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం నాయకులు పుల్లన్న ,రంగన్న, యోహాన్, రామాంజనేయులు, ఉరుకుందు , అనిల్ కుమార్, వివిధ మండలాల సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డు నిర్మాణాలను పరిశీలించిన కోడుమూరు ఎంపీడీవో





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలోని కోడుమూరు మండలంలోని గ్రామాల సందర్శనలో భాగంగా కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు పులకుర్తి గ్రామమునకు వెళ్లి పులకుర్తి గ్రామంలో రైతులు తమ పశువులను సంరక్షించుకునేందుకు కట్టుకునే గోకులం షెడ్డు నిర్మాణాలను పరిశీలించారు నిర్మాణాలు వేగవంతం చేసి ప్రభుత్వం ఇచ్చేటువంటి లబ్ధిని త్వరగా తీసుకోవాల్సిందిగా వారు ఈ సందర్భంగా తెలియజేశారు అక్కడ పనిచేయుచున్నటువంటి వారికి కూడా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు అలాగే సచివాలయంలో సందర్శించి సచివాలయంలో ఉద్యోగస్తులు అందరు కూడా సమయపాలన పాటించవలనని ఉదయం 10:30 గంటలకు ఖచ్చితంగా మరియు సాయంత్రం 5 గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయవలెనని ఫీల్డ్ విజిట్ కి వెళితే కచ్చితంగా మూమెంట్ రిజిస్టర్స్ లో నమోదు చేయవలెనని తెలియజేసి పెండింగ్లో ఉన్నటువంటి సచివాలయ సర్వేలన్నీ కూడా పూర్తి చేయవలసిందిగా ఆదేశిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల యొక్క సమస్యలను సావధానంగా వినవాలని తెలియజేస్తూ అంగన్వాడి సెంటర్ సందర్శించి పులకుర్తిలో నాలుగో సెంటర్ నందు గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు సెంటర్ నుండి ఇచ్చేటువంటి పౌష్టిక ఆహార అందుతుందా లేదా అని పర్యవేక్షణ చేస్తూ సెంటర్ ను సక్రమంగా నిర్వహించాలని అక్కడ ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లు తెలియజేశారు అదే విధంగా గ్రామపంచాయతీలు పరిధిలో గృహ నిర్మాణ శాఖ సంబంధించి గృహాలు అర్హత కలిగినటువంటి వారిని చెక్ చేసేటువంటి సందర్భంలో హౌసింగ్ డిఈ గారు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఎంపీడీవో ఇల్లు తిరిగి వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు తదుపరి కళ్ళపరి సచివాలయంలో సందర్శించి సచివాలయం యొక్క సిబ్బందికి తో సమయపాలన గురించి అటెండెన్స్ గురించి సర్వేల గురించి జాగ్రత్తగా సచివాలయం పనులు త్వరితగతిన పూర్తి చేయవలెనని ఆదేశించారు. పులకుర్తి గ్రామ పరిధిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకంలో సందర్శించి మధ్యాహ్న భోజన పథకమును సక్రమంగా నిర్వహించవలెనని ఏజెన్సీ వారిని మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం కు తెలియజేశారు మధ్యాహ్న భోజన పథకం వడ్డించేటువంటి ప్రదేశంలో కూడా నీడలో పెట్టవలెనని పరిసరాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని తెలియజేస్తూ మధ్యాహ్న భోజన పథకం యొక్క ఏజెన్సీకి హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు

# కోడుమూరు సి బెలగల్ మండలంలో టీడీపీకి భారీ షాక్

మన గళం కోడుమూరు: కోడుమూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సి బెలగల్ మండలంలోని కంపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు, పెద్దలు, యువతతో కలిసి మొత్తం 150 కుటుంబాలు ఈ రోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ కొత్తగా చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కోడుమూరు ప్రాంతంలో ప్రజలు టీడీపీపై విసుగు చెందారని, అభివృద్ధి, సంక్షేమం ఆగిపోయిందన్నారు.






ప్రజల పక్షాన నిలిచిన వైయస్ఆర్‌సీపీ వైపు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక న్యాయం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రజలు మాట్లాడుతూ..

టిడిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోవడం లేదన్నారు, గ్రామాభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైయస్ఆర్‌సీపీ పార్టీ ప్రజల కోసం నేలమీద పనిచేస్తుందని నమ్మకంతో ఆ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి తులసి రెడ్డి , నాయకులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# ఆలూరు నుంచి అమరావతి దాక..!!

- అనతి కాలంలోనే బిజెపిలో సముచితస్థానం.
- బిజెపి (ఓబీసీ) మీడియా రాష్ట్ర కో కన్వీనర్ గా అంబన్న నియామకం.




( ఆలూరు మనగళం ): కర్నూలు జిల్లా, హాలహర్వి మండలం ఈనాడు విలేకరిగా ప్రస్థానం ప్రారంభించి, జర్నలిజంలో తనదైన ముద్రవేసి, అంచలంచెలుగా ఎదిగారు. ఆలూరు అసెంబ్లీ, ఆదోని డివిజన్, కర్నూలు జిల్లా ఈనాడు, ఈటీవి2 సంస్థ లో సుదీర్ఘకాలం పాటు పని చేశారు. ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ ప్రత్యక్ష ఎన్నికల్లో కర్నూలు జిల్లా అధ్యక్షులుగా విజయం సాధించారు. యూనియన్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ సమితి సభ్యులుగా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తన సొంత నియోజకవర్గమైన ఆలూరు నుంచి బీజేపీలోకి అడుగుపెట్టారు. అసెంబ్లీ కో- కన్వీనర్ గా పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తూ తన ప్రతిభను చూపి రాష్ట్ర బిజెపి పెద్దల ఆశీర్వాదాన్ని అందుకున్నారు. ఆలూరు అసెంబ్లీ కో-కన్వీనర్ గా ఉన్న అంబన్న వాల్మీకి కావడంతో బిజెపి (ఓబీసీ) మీడియా రాష్ట్ర కో-కన్వీనర్ గా స్థానం సంపాదించుకున్నారు.

# మిస్కిన్ సత్యనారాయణకు నివాళి

- సిపిఎం మాజీ సీనియర్ నాయకుడు




మన గళం కోడుమూరు: సిపిఎం పార్టీ మాజీ సీనియర్ నాయకుడు మిస్కిన్ సత్యనారాయణ మంగళవారం తెల్లవారుజామున అనారోగ్య కారణంగా వైశురీత్య వారు స్వర్గస్తులయ్యారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామకృష్ణ మండల కార్యదర్శి కే రాజు సిఐటియు మండల కార్యదర్శి గఫూర్ మియ మండల అధ్యక్షులు జిపి వీరన్న చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మన్న మల్లికార్జున భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ మిస్కిన్ సత్యనారాయణ సిపిఎం పార్టీకి ఏళ్ల తరబడి ఎనలేని సేవలు చేశారని బెలగల్ కోడుమూరు మండలాల్లో కార్మికుల కోసం రైతుల కోసం పేదల కోసం ఎంతో కష్టపడి పని చేశారని అన్నారు అలాంటి వ్యక్తి ఇక లేకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు సత్యనారాయణగారి ఆత్మకు శాంతి చేకూరాలని వారందరూ ఐదు నిమిషాలు మౌనం పాటించారు

# సైబర్ బీమా.. ఆన్‌లైన్ మోసాలకు ఆర్థిక రక్షణ కవచం

హైదరాబాద్ , డిసెంబర్ 9, మన గళం : ఇప్పుడు రోజూవారీగా సైబర్ నేరాల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. మొబైల్‌లో ఓ లింక్ తాకినా, ఓటీపీ చెప్పినా, ఒక చిన్న అజాగ్రత్తతో క్షణాల్లో లక్షలు, లక్షల రూపాయలు ఖాళీ అవుతున్న ఘటనలు వరుసగా బయటపడుతున్నాయి. కష్టపడి సంపాదించిన సొమ్ము కళ్లముందే ఆన్‌లైన్ ఖాతాల్లో నుంచి మాయమవుతుంటే ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బీమా సంస్థలు సైబర్ బీమా అనే కొత్త రక్షణ కవచాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాయి. సాధారణంగా ఆరోగ్య బీమా, వాహన బీమా, జీవ బీమా గురించి చాలా మందికి తెలుసు. అయితే ఇప్పుడు ఆన్‌లైన్ మోసాలనుంచి రక్షణ కోసం ప్రత్యేకంగా సైబర్ బీమా కూడా అందుబాటులో ఉంది. ఈ బీమాను ఒక్క వ్యక్తి పేరుతోనే కాకుండా, మొత్తం కుటుంబ సభ్యుల కోసం కూడ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇంట్లో ఎవరి పేరుతో అయినా జరిగే ఆన్‌లైన్ మోసాల్లో డబ్బులు పోయిన సమయంలో ఈ సైబర్ బీమా కొంత మేర ఆర్థిక నష్టాన్ని భర్తీ చేసేలా పనిచేస్తుంది. ఈ మధ్య చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరి చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంది. సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డిజిటల్ పర్సులు ఇప్పుడు జీవితంలో భాగమైపోయాయి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా పెద్దవయసు వారు, స్మార్ట్‌ఫోన్ వివరాలు బాగా తెలియని వారు తెలియకుండానే తప్పుడు లింకులు తెరవడం, ఖాతా వివరాలు పంచుకోవడం వల్ల మోసగాళ్ల బారిన పడే ప్రమాదం ఎక్కువైపోతోంది. అలాగే పిల్లలు కూడా ఆటపాటల పేరుతో రావొచ్చిన అపరిచిత సందేశాలకు స్పందించి సమస్యల్లో చిక్కుకునే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో మొత్తం కుటుంబాన్ని ఆర్థికంగా రక్షించుకోవడానికి సైబర్ బీమా ఒక మంచి ఆసరాగా నిపుణులు చెబుతున్నారు. చట్టపరమైన సాయం కూడా కల్పించే అవకాశం ఉంటుంది.

# స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభిస్తాం

**- యువత నైపుణ్యాభివృద్ధికి అనుగుణంగా కోర్సులు రూపొందించండి- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల: జిల్లాలోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడానికి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) ను జనవరి మూడో వారంలో ప్రారంభించేందుకు చర్యలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సలహా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ నరసింహారావు, ఎల్డీఎమ్ రవీంద్ర కుమార్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న యువతకు మెరుగైన నైపుణ్య మెళకువలు అందించడానికి యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు చదివిన యువతకు ఉచిత శిక్షణ, ప్రతి బ్యాచ్‌లో 60 మంది అభ్యర్థులకు వసతి, భోజనం సహా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించి, వారు స్వయం ఉపాధి సాధించేలా కోర్సులను రూపొందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. జిల్లా ప్రత్యేకతలకు అనుగుణంగా కోర్సులు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేస్తూ తిరుపతి, మహానంది వంటి దేవస్థానాల్లో వాడే పూలతో అగరబత్తుల తయారీ, అరటి నార, గుర్రపుడెక్కతో చీర తయారీ వంటి వాటిల్లో శిక్షలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాలు అధికంగా ఉన్నందున అందుకు అనుసంధానమైన శిక్షణలు, సోలార్ ఫలకాలు అమరిక, డ్రోన్ మరమ్మత్తు శిక్షణ వంటి కోర్సులను ప్రవేశపెట్టాలని ఆమె సూచించారు. జిల్లాలో యువత స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగేందుకు ఆర్ఎస్ఈటీఐ ఒక కీలక వేదికగా నిలవాలని కలెక్టర్ సూచించారు.

## కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రము నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్



మన గళం కోడుమూరు: కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ బి నాగరాజు డి సి హెచ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ పీఎంఎస్ఎంఏ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి 256 మంది హాజరయ్యారు పీఎంఎస్ఎంఏ డాక్టర్ ఎస్ ప్రగతి గైనకాలజిస్ట్ 107 మంది గర్భిణులకు ఉచితంగా స్కానింగ్ మరియు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఆరోగ్య సలహాలు ఈ సందర్భంగా వారికి అందించారు డాక్టర్ ఎస్ ప్రగతి గైనకాలజిస్ట్ కోడుమూరు హాస్పిటల్ నందు నిరంతరం అందుబాటులో ఉండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మరియు సిజేరియన్ ఆపరేషన్లు మరియు గర్భవతులకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి సుమారు 40 వేల రూపాయలు విలువచేసే టినెక్టప్లస్ ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా సామాజిక కేంద్రం సూపర్డెంట్ నాగరాజు తెలియజేశారు అలాగే డాక్టర్ రోసిరి జనరల్ ఫిజీషియన్ అందుబాటులో ఉన్నారని వారు తెలియజేశారు అన్ని రకాల వ్యాధులకు ఇక్కడ చికిత్స అభ్యర్థిస్తారని 24 గంటలు హాస్పిటల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

# ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కీలక పనితీరు సూచికలు) పై వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ అమలులో వంద శాతం పురోగతి సాధించాలని సూచించారు. జిల్లాలో గర్భిణలకు అందించే యాంటీ-నేటల్ కేర్ (ఏఎన్సీ) సేవలు తప్పనిసరిగా 100 శాతం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ రిజిస్టర్ చేసి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం సకాలంలో ఆరోగ్య పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, బీపీ, బరువు, టీకాలు, పోషకాహారానికి సంబంధించిన సేవలు అందించాలని తెలిపారు. శిశు మరణాల శాతాన్ని కూడా పూర్తిగా తగ్గించాలన్నారు. విలేజ్ హెల్త్ , వెల్నెస్ సెంటర్ లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడిసిఎల్, డిపిఓ లకు సూచించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఫేషియల్ రికగ్నైజేషన్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సీపీఓ భారతి, డీఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# బ్రేకప్ తర్వాత మంధాన హృదయం చెప్పిన మాట




హైదరాబాద్ , డిసెంబర్ 9 , మన గళం:

పెళ్లి రద్దు నిర్ణయంతో వార్తల్లో నిలిచిన టీమిండియా స్టార్ స్మృతి మంధాన తన వ్యక్తిగత జీవితం చుట్టూ నెట్టింట వచ్చిన చర్చలకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చింది. బాలీవుడ్ గాయకుడు పలాశ్ ముచ్చల్‌తో అనుబంధం ముగిసిన తర్వాత తొలి సారిగా భావోద్వేగాలను వ్యక్తం చేస్తూ ఒక వీడియో పోస్ట్ చేసి మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రశాంతంగా ఉండడం అంటే మౌనం కాదు, మనసు ఎంత బలంగా ఉంటుందో అది చూపించే గుణమని మంధాన చెప్పింది.

తాజాగా వచ్చిన వన్ ప్లస్ ప్రకటనలో పాల్గొన్న మంధాన తన ఆత్మస్థైర్యాన్ని, మనసులోని నమ్మకాన్ని వెల్లడించింది. గత కొన్ని నెలల్లో వచ్చిన వ్యక్తిగత ఒత్తిడులు, విమర్శలు, సోషల్ మీడియాలోని ట్రోల్స్ అన్నింటినీ ఎదుర్కొంటూ నిలబడిన తన తీరు ఆ వీడియోలో స్పష్టమైంది. వివాహానికి సిద్ధమైన సమయంలో వచ్చిన మార్పు తనను కుదిపి వేసినా, ఆ అనుభవమే తనను మరింత బలంగా తయారు చేసిందని చెప్పింది.

వరల్డ్‌కప్‌లో అదరగొట్టిన మంధాన ఆ తర్వాత వ్యక్తిగత నిర్ణయాలతో వార్తల్లో నిలిచింది. ప్రేమించిన వ్యక్తితో సంబంధం ముగియడంతో షాక్‌లో పడిన అభిమానులకు తన మౌనమే జవాబని చెప్పిన ఆమె, “నా మౌనం కూడా మాట్లాడుతుంది. ఓటములను అంగీకరించడం నేర్చుకున్నా. ఇప్పుడు స్పష్టతనే ఎంచుకున్నా” అని భావోద్వేగంగా చెప్పింది.

యాజమాన్యం అంటే ఒక హోదా కాదు, మనసులోని ధైర్యం అని చెప్పిన మంధాన, “ఇక్కడ మరొకరిని ఛాంపియన్‌గా చూడాలని లేదు. నా ఆటను నేను నాదైన రీతిలో ముగించాలనుకుంటున్నా” అని స్పష్టం చేసింది.

ఆమె పోస్ట్ వచ్చిన గంటలోనే లక్షలాది మంది వీక్షించారు. మంధాన ప్రచారకర్తగా ఉన్న వన్ ప్లస్ కొత్త ఫోన్ డిసెంబర్ 17న విడుదల కానుంది.

## పీఎం సూర్య ఘర్ పథకంలో పురోగతి పెంచాలి



- వెండర్ ఎంపిక పూర్తైన దరఖాస్తులను పరిష్కరించాలి
- బ్యాంకులు ఆర్థిక సాయం అందించాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల : ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో నంద్యాల జిల్లాలో అంచనా మేరకు పురోగతి సాధించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డీఈలు, ఈఈలతో పీఎం సూర్యఘర్ పథకంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీ సుధాకర్, ఎల్డీఎం రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యంలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు కూడా ఈ అంశంపై ప్రత్యేకంగా సమీక్ష చేసే అవకాశముందని పేర్కొన్నారు. ప్రతి మండలంలో లక్ష్యానికి అనుగుణంగా పురోగతి సాధించాలన్నారు. వెండర్ ఎంపిక (కమిషన్) పూర్తయిన దరఖాస్తులను ఆగకుండా వెంటనే పూర్తి చేసి, లబ్ధిదారులు ప్రయోజనం పొందేలా చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. తక్కువ శాతం పురోగతి కనబరుస్తున్న నంద్యాల, రుద్రవరం, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, ఔకు, సంజామల, బనగానపల్లె (రూరల్), ఆత్మకూరు (రూరల్), శ్రీశైలం, ప్యాపిలి మండలాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మండలాల్లో శనివారం నాటికి గణనీయమైన పురోగతి సాధించేలా తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులకు అవసరమైన రుణ సహాయం బ్యాంకుల ద్వారా సులభంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, బ్యాంకింగ్ వ్యవస్థ పథకం అమలులో పూర్తిగా సహకరించాలని కలెక్టర్ సూచించారు.

## దరఖాస్తులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

- పిఎంఈజిపి లక్ష్యాలను అధిగమించాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మనగళం, నంద్యాల : సింగిల్ డెస్క్ ద్వారా అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి, నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, ఎల్డిఎమ్ రవీంద్ర కుమార్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను అవసరమైన అన్ని పత్రాలు అర్జీదారుల నుంచే తెప్పించుకొని, తిరిగి పంపకుండా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఆర్. కృష్ణాపురంలోని హస్తకళల స్టోన్ మర్చెంట్లను మరింత ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కోసం 4 కొత్త ప్రాజెక్టులను ఏర్పాటు చేసే అవకాశం ఉందని, వాటికి తగిన స్థలాలను గుర్తించి సంబంధిత యాజమాన్యాలతో చర్చించి, వివరాలను ఇన్వెస్ట్మెంట్ ట్రాకర్‌లో అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. పీఎంఈజీపీ కింద కేటాయించిన 137 లక్ష్యాల్లో కేవలం 59 మాత్రమే పూర్తి అయినందున, మిగిలిన వాటిని ప్రాధాన్యంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా అర్హులైన వారికి బ్యాంకులు ఆర్థిక సహాయం అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని బ్యాంకర్లను కోరారు. గత త్రైమాసికంలో మొత్తం 1,025 పరిశ్రమల దరఖాస్తులు అందగా, 973 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని, ఇంకా 52 దరఖాస్తులు వివిధ శాఖల్లో పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీలు తదితర శాఖలు గడువులోపే అనుమతి ప్రక్రియ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహానికి కింద పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీ సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి పథకాల ద్వారా జిల్లాలో 9 యూనిట్లకు రూ. 35.41 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణీత లక్ష్యాలను అధిగమించి జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, యువతి%-%యువకుల నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.